# 2011 రాశిఫలాలు

## వృషభం

**జనవరి** ఈ మాసం గృహ సంబంధమైన విషయములు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఎంతగానో ఉపకరిస్తాయి. దీర్ఘాలోచనలు చేస్తారు. ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అధిక ప్రాధాన్యతనిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి, చిన్నతరహా పరిశ్రమల వారికి అనుకూలంగా ఉంటుంది. వివాదాస్పద అంసాలను సామరస్యంగా పరిష్కరించుకోగలుగుతారు. కీలక విషయాలలో జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు. స్త్రీ సంతానం పట్ల విశేష ప్రేమాభిమానాలు కనబరుస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టిని సారిస్తారు. నిత్యం కనకధారాస్తోత్రం పఠించండి.

**ఫిబ్రవరి** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. నూతన కాంట్రాక్టులను కైవసం చేసుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. సోదరుల నుండి ఆస్తి, ధన వస్తు లాభాలు పొందుతారు. పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పారిశ్రామిక రంగాల వారికి సన్మాన యోగం ఉంటుంది. షేర్లు,భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మార్చి** పనులలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. దూరపు బంధువులను కలుసుకుని ఆనందంగా గడుపుతారు. రాజకీయ నాయకులతో పరిచయాలు ఏర్పడతాయి. పాత బాకీలు వసూలవుతాయి. ప్రత్యర్థులను మీ దారికి తెచ్చుకుంటారు. వ్యక్తిగత విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. చర్చలు ఫలిస్తాయి. వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపడతారు. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**ఏప్రిల్** ఈ మాసం ముఖ్యమైన విషయాలలో నిదానం అవసరం. అర్థంలేని రాజకీయాలతో కాలాన్ని వ్యర్థం చేసే వారి వలన చికాకులు ఏర్పడతాయి. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. మీ మాటల చాతుర్యంతో ప్రయోజనాలను పరిరక్షించుకోగలుగుతారు. బంధువులకు సంబంధించి కొన్ని వ్యవహారాలను మీరు నిర్వహించవలసి వస్తుంది. ఆరోగ్యపరంగా వైద్యుని సంప్రదించవలసి రావచ్చు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. వినూత్నమైన మీ ఆలోచనలను అర్థం చేసుకోగల సన్నిహిత వర్గం కోసం అన్వేషిస్తారు.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

Mulugu.com

**మే** నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమీకరణ చేసుకుంటారు. సాంకేతిక కారణాల వలన పనులు నిదానంగా సాగుతాయి. ఆలసత్వం ఏర్పడుతుంది. హానికలిగించే నిజం కన్నా హాయి గొలిపే అపద్ధమే మేలని గ్రహించండి. పట్టువిడుపు ధోరణి కనబరచండి. గతంలో దూరమైన సన్నిహిత వర్గం తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి. కొన్ని బాధ్యతల నుండి ఉద్దేశ్యపూర్వకంగానే తప్పుకుంటారు. కళాసాహిత్యరంగాలలో అభిరుచిని కనబరుస్తారు. అర్హతలను నిర్దేశించేది ధనమేనని రూఢీ చేసుకుంటారు. నిత్యం ఆరాళికుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని అర్చించండి.

**జూన్** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకు తీరతాయి. వృత్తి, వ్యాపారాలు ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. జిల్లేడు వత్తులతో నిత్యం దీపారాధన చేయటం చెప్పదగిన సూచన. కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. బంధువుల నుండి మాట సహాయం పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సంఘసేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఒకరి ప్రేమయం వలన ఎంతో వివాదాస్పదం అవుతుందనుకున్న పని సానుకూల పడుతుంది.

**జూలై** ఆదాయ వ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. మీ అంచనాలు ఫలిస్తాయి. విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి. కృషి వ్యర్థము కాదు అన్న సంగతి కొన్ని సంఘటనల వలన ఋజువు అవుతుంది. ప్రతిష్టకు పోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించు కుంటారు. ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో పని చేయదు. మానసిక ప్రశాంతతకుగాను యోగావంటి వాటిపైన దృష్టిని సారిస్తారు. గతంలో ఒదులుకున్న అవకాశాలను తిరిగి దక్కించుకునే యోచనలు చేస్తారు. వివిధ రకముల వృత్తుల వారు వ్యాపారులకు వ్యక్తిగత నైపుణ్యములను నిరూపించు కోవడానికి వేచి ఉంటారు.

**ఆగస్టు** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. చిరకాల కోరిక నెరవేరుతుంది. వివాహ ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. కార్యాలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు. సోదరుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**<u>సెప్టెంబరు</u>** ఈ మాసం కుటుంబంలో కొన్ని శుభకార్యాలకు తలపెట్టిన శుభకార్య ప్రయత్నాలు సానుకూల పడతాయి. తాత ముత్తాతల నుండి వచ్చిన కొన్ని ఆస్థి పాస్తులను అమ్మటానికి లేదా తనఖా ఉంచటానికి మీపై వత్తిడి రావచ్చు. ఇరుగుపొరుగు వారితో స్నేహం బలపడుతుంది. రాజకీయాలలో, కార్మిక సంఘాలలో, పనిచేసే వారికి సంఖ్యా బలము మునుపటికన్నా పెరుగుతుంది. వృత్తిపరంగా తలపెట్టిన కొన్ని పనులలో విజయాలను చవి చూస్తారు. వాజ్యాలు, కోర్టుల ఫలితాలు మీకు అనుకూలంగా పరిణమిస్తాయి. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

**<u>అక్టోబరు</u>** ధనాదాయం బావుంటుంది. ఎన్నాళ్ళుగానో ముడిపడని స్థిరాస్థి వ్యవహారంలో మీకను కూలంగా నిర్ణయం తీసుకోబడుతుంది. వివాహాది శుభకార్యాలకు చేసే ప్రయత్నాలు ఆశాజనకంగా వుంటాయి. ఈ వారంలో మీరు కేంద్రీకరించి తలపెట్టిన ప్రతిపని కార్యరూపం దాలుస్తుంది. అంటే మీ ఆలోచనలు ఫలిస్తాయన్నమాట. స్వయం వృత్తిలో ఉన్న వారికి  ఉన్న ఫళంగా పెను మార్పులు జరగకపోయినా అభివృద్ధి క్రమ వృద్ధిగా వుంటుంది. నివసించే గృహము లేదా వ్యాపార స్థలము మొదలైన వాటికి తలపెట్టిన  మార్పులు, చేర్పులుకు  అనుకూలంగా వుంటుంది.

**<u>నవంబరు</u>** ఈ మాసం పనులు నిదానంగా పూర్తవుతాయి. వృత్తి ఉద్యోగాలలో, వ్యాపారంలో మీకు సమాన స్థాయి పోటీగా కొన్ని సంఘటనలు, వ్యక్తులు ఎదురు కావచ్చు. అన్ని విషయాలను బాగా ఆలోచించి మొదలు పెట్టడం నిర్వర్తించడం చేయవలసిన వారమిది.  డబ్బు, లేదా విలువైన వస్తువుల రవాణాలో మెళకువతో సంచరించండి. సర్వ రక్షా చూర్ణంతో స్నానం చేయడం వలన మేలు కలుగుతుంది. మాతృ సంబంధీయ వర్గీయుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. పైరవీలు చేసే వారికి దూరంగా ఉండండి.  కృషి లోపం లేకుండా జాగ్రత్తలు వహించండి.

**<u>డిసెంబరు</u>** ఈ మాసం ఆర్థిక వ్యవహారాలను వాయిదా వేయండి. జీవితభాగస్వామితో అభిప్రాయ భేదాలు పొడసూపుతాయి.  ఆహార నియమాలు పాటించడం అన్ని విధాలా శ్రేయస్కరం. మీరు ఎంతగా శ్రమించిన పనలు నిదానంగా సాగుతాయి. ఉపయుక్తం లేని ఖర్చులు చోటు చేసుకుంటాయి. అయితే అచిరకాలంలోనే బంగారు బాటగా భవిష్యత్తు కనబడుతుంది. ఇందువలన ఉత్సాహవంతంగా ఉంటారు. మిత్రబృందాలు అండగా నిలుస్తాయి.  విహారయాత్రలు చేస్తారు. కఠినమైన నిర్ణయాలను తీసుకుంటారు. వాటిని అమలు పరచడానికి సమయం కోసం వేచి ఉంటారు.

Copyright © 2011 mulugu.com All Rights Reserved